
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం**:

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు**:

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  – పిల్లల వయస్సు
  – బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  – క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము**:

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  – ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  – యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. సమూయేలు జన్మించుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 3

## అధ్యాయము 1: Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము

ఈ భాగము దాదాపు ఆరు వందల సంవత్సరముల కాలాన్ని గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన కనాను లో ప్రవేశించిన క్రీస్తు పూర్వము 1400 నుండి సమూయేలు న్యాయాధిపతిగా నియమించబడిన క్రీ.పూ. 1100 వరకు ఈ పాఠాలలో వివరించబడింది.

మొదటి భాగములో యెహోషువ కనాను దేశమును స్వాధీనం చేసుకున్న విషయాలు వ్రాయబడ్డాయి. యెహోషువ ఐగుప్తు చెరలో జన్మించాడు. మోషేకు పరిచారకుడుగా శిక్షణ పొందాడు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి నడిపిస్తున్న మోషేకు వారసుడిగా దేవుడు యెహోషువను నియమించాడు.

యెహోషువ క్రీస్తుకు మాదిరిగా ఉన్నాడు. గ్రీకు భాషలో యేసు అనే పేరుకు రక్షకుడు అని అర్థము. యెహోషువ అనే పేరుకు కూడా అదే అర్థం ఉంది. యెహోషువ ప్రభువును కుటుంబంతో కలిసి సేవించాలని నిర్ణయించుకున్నాడు. చివరి వరకు ప్రభువు పట్ల విశ్వాసము, నమ్మకము, ధైర్యంతో జీవించాడు. విశ్వాసముతో కనాను దేశమును జయించి దేవుని ప్రజలను వాగ్దాన భూమికి నడిపించాడు. రాహాబు కిటికీ ద్వారమునకు కట్టిన ఎర్రని దారము ఆమెను ఆమె కుటుంబాన్ని రక్షించినట్లు యేసు ప్రభువు రక్తము మానవజాతిని వారి పాపములనుండి రక్షించగలదు . యెహోషువ చనిపోవడానికి ముందు ప్రభువును వెంబడించకపోతే కలిగే పరిణామాలు గురించి వారికి వివరించాడు.

దాదాపు 350 సంవత్సరముల పాటు నడిపించిన న్యాయాధిపతులను గురించి తరువాత భాగములో వ్రాయబడింది. న్యాయాధిపతి అంటే విమోచించు వాడు లేదా రక్షించువాడు అని అర్థము. న్యాయాధిపతులు తమ ప్రజలను రక్షించే వారు గనుక క్రీస్తుకు గుర్తుగా ఉన్నారు. సమూయేలు ఇశ్రాయేలీయుల చివరి న్యాయాధిపతి. సమూయేలు ఇశ్రాయేలీయులకు యాజకుడు,ప్రవక్తగా కూడా ఉన్నాడు.

యెహోషువ, మిగిలిన నాయకులు మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు దేవుని విషయములలో వెనుకబడి పోవడం మొదలైంది. వారు తమకు ఇష్టం వచ్చినట్లు జీవించటం మొదలు పెట్టారు అని బైబిల్ గ్రంథం చెబుతుంది. వారు ప్రభువును నిర్లక్ష్య పెట్టి, తాము నివసించే ప్రాంతపు జనుల దేవతలను ఆరాధించటం మొదలు పెట్టారు.ప్రభువు వారి చర్యల వలన కోపముతో నిండినవాడై శత్రువులు వారి మీదికి వచ్చునట్లు చేసాడు. వారి శ్రమలలో, కష్టాలలో దుఃఖముతో మొర పెట్టినప్పుడు వారిని రక్షించడానికి దేవుడు న్యాయాధిపతులను పంపించేవాడు. ఆ సమయములో వారు కొన్ని రోజులు దేవునికి ఇష్టమైన వారుగా జీవించేవారు గాని తిరిగి దేవునికి దూరమైపోయేవారు. వారు పాపముతో జీవిస్తున్నప్పటికి, దేవుడు వారిని ఎంతో దయతో కాపాడాడు.

సమూయేలు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు తమను పరి పాలించడానికి ఒక రాజు కావాలి అని ఇశ్రాయేలీయులు అడిగారు. అది దేవుని దృష్టికి ఇష్టముగా లేనప్పటికి, వారి కోరికను తీర్చాడు .

ఈ పాఠాలు మనకు ఎన్నో దేవుని ఆజ్ఞలను వివరిస్తాయి. 2,4,9,10 పాఠాలలో దేవుడు ఎటువంటివాడు. అనే విషయాన్ని చూడవచ్చు. ఆయన ఎంత శక్తి మంతుడు అని గ్రహించవచ్చు. దేవుడు ఎంతో దయ కలిగి న్యాయాధిపతుల ద్వారా ఇశ్రాయేలీయులను కాపాడటం 3.4,8-12 పాఠాలలో చూడవచ్చు. ప్రభువు ఎంతో దయను, శక్తిని వారికి కనపరచినప్పటికీ మానవ హృద యాలు ఎంతో తిరుగుబాటు స్వభావంతో నిండి ఉంటాయి అనే విషయాన్ని గమనించవచ్చు. మానవ హృదయం లోని చెడుతనము తుడిచివేయడానికి దేవునికి రక్షకుని పంపించడం ఒకటే మార్గం.

ప్రభువైన యేసుని మనము రక్షకునిగా అంగీకరించినప్పుడు, ఆయన మన హృదయలలో ఉండి పాపము చేయకుండా మనలను ఆపగలడు .

మనము ఈ సత్యాలను ధ్యానించి విశ్వసించి పిల్లలకు బోధించినప్పుడు వారి హృదయాలను దేవుడు తప్పక మారుస్తా-డు. దేవుడు యెహోషువ తో- నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ ప్రభువు నీకు తోడై యుండును అని ధైర్యపరిచాడు యెహోషువ 1:9.

# అధ్యాయము 2: సమూయేలు జన్మించుట

1 సమూయేలు 1,2 అధ్యాయాలు

**ఉద్దేశము**: యధార్థ హృదయముతో చేసిన ప్రార్థనలను దేవుడు తప్పక ఆలకిస్తాడు అని బోధించుట.

**ముఖ్యాంశము**: మీకు ఏదైనా వస్తువు మీద చాలా కోరిక కలుగుతుందా? సైకిల్ లేదా కంప్యూటర్ గేమ్స్ ఉంటే బాగుంటుంది అని ఆశగా అనిపిస్తుంది కదూ! అవి ఎలాగైనా కావాలి అనే కోరికతో ఎప్పుడూ వాటిని గురించి ఆలోచిస్తూ ఉంటారు. మీ ప్రక్కింటిలో మీ స్నేహితుడు సైకిల్ కొనుక్కుంటే మీ కోరిక ఇంకా ఎక్కువ అవుతుంది. మీ తల్లిదండ్రులు ఇప్పుడు కొనడానికి వీలు కాదు అని చెప్తే మీకు ఇంకా ఎక్కువ బాధ అనిపిస్తుంది.

**గతవారము**: గత వారము సమ్సోను గురించి తెలుసుకున్నాము. సమ్సోను లోని ప్రత్యేకత ఏమిటి? అతడు ఎంతో బలవంతుడు జుట్టు కత్తిరించుకొనక పోవడంవల్ల చూడడానికి ప్రత్యేకంగా కనిపించేవాడు. సమ్సోను జుట్టు కత్తిరించుకున్న వెంటనే అతని బలం తొలగిపోతుంది అని చెప్పాడు. సమ్సోను తల్లిదండ్రుల మాట వినకుండా ఫిలిష్తీయుల లోని స్త్రీలను వివాహమాడి దేవుని ఆజ్ఞలకు అవిధేయత చూపాడు. సమ్సోను దెలీలా అను స్త్రీ తో కలిసి ఉంటున్న సమయంలో, ఆమె డబ్బుకు ఆశపడి సమ్సోను బలమును గురించిన రహస్యము తెలుసుకుంది. సమ్సోను జుట్టు కత్తిరించగానే అతని బలము పోయినందున ఫిలిష్తీయులు అతనిని బంధించి, కళ్ళు పీకివేసి బందీ గృహములో తిరుగలి విసరు వానిగా ఉంచారు. ఫిలిష్తీయులు దాగోను గుడిలో పండుగ చేసుకుంటున్న సమయంలో సమ్సోను దేవునికి ప్రార్థించి గుడి స్తంభములను గట్టిగా లాగిన వెంటనే ఆ గుడి కూలిపోయి సమ్సోను తో పాటు దాదాపు మూడు వేల మంది ఫిలిష్తీయులు మరణించారు.

గిద్యోను, సమ్సోను ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతులు. ఇశ్రాయేలీయులు ప్రభువును మరచి దూరమైనప్పుడు దేవుడు వారిని శత్రువులకు అప్పగించే వాడు. తిరిగి వారు పశ్చాత్తాపముతో ప్రార్థించినప్పుడు వారిని రక్షించడానికి న్యాయాధిపతులను పంపేవాడు. ఇశ్రాయేలీయులకు చివరి న్యాయాధిపతి అయిన సమూయేలు గురించి తెలుసుకుందాము. సమూయేలు తరువాత ఇశ్రాయేలీయులు రాజులను ఏర్పాటు చేసుకున్నారు.

**ఎల్కానా కుటుంబముతో షిలోహు వెళ్ళుట**: ఎఫ్రాయిము మన్యములో ఎల్కానా, హన్నా అను దంపతులు ఉండేవారు. ఎల్కానా హన్నాను ఎంతగానో ప్రేమించే వాడు. కానీ హన్నాకు పిల్లలు లేనందువలన ఎల్కానా పెనిన్నా అనే మరొక స్త్రీని వివాహము చేసుకున్నాడు. ఆ దినములలో పిల్లలు లేకపోవడం ఎంతో గొప్ప పాపముగా ఎంచేవారు. పెనిన్నా వలన ఎల్కానాకు చాలామంది పిల్లలు పుట్టారు. ఎల్కానా దేవుని యందు భయభక్తులు కలిగిన వాడు. ఎల్కానా ప్రతి సంవత్సరము కుటుంబముతో కలిసి దేవుని మందిరమునకు వెళ్ళేవాడు. రామా అనే పట్టణంలో నివసించేవాడు. రామాకు షిలోహు చాలా దగ్గరలో ఉండేది. వారందరూ మందిరమునకు వెళ్ళి దేవుని ఆరాధించి, స్తుతించి సంతోషంగా వచ్చేవారు. కానీ హన్నా మాత్రము వారితో కలిసి సంతోషంగా ఉండేది కాదు. పిల్లలు లేనందువలన ఎంతో దుఃఖముతో ఉండేది.

**హన్నా యొక్క దుఃఖము**: తనకు పిల్లలు లేనందువలన హన్నా ఎంతో దుఃఖము గా ఉండేది. ఆమెకు ప్రపంచములో అన్నిటికన్నా ఎక్కువగా పిల్లలు కావాలనే కోరిక ఉండేది. పెనిన్నాకు కలిగిన పిల్లలు ఆడుతూ తిరుగుతూ ఉంటే తనకు కూడా పిల్లలు ఉంటే బాగుంటుంది అనే కోరిక బలంగా కలిగేది. పెనిన్నా హన్నాను విసిగిస్తూ, కోపము పుట్టించేది. ఎల్కానా హన్నాను ఎక్కువగా ప్రేమించుట వలన పెనిన్నా అసూయతో హన్నాను ఎగతాళి చేస్తూ పిల్లలు లేరు అని ఎంతో చులకనగా చూస్తుండేది. ఎల్కానా మందిరమునకు వెళ్ళి బలులు అర్పించిన సమయములో పెనిన్నా కంటే హన్నాకు ఎక్కువ బహుమతులు ఇచ్చేవాడు. హన్నా ప్రభువు పట్ల ఎంతో ప్రేమ కలిగిన స్త్రీ. పెనిన్నా తనను విసిగించి కోపము తెప్పిస్తున్నప్పటికి ఎంతో సహనము కలిగి ఉండేది. ఎంతో కష్టంగా ఉన్నప్పటికీ హన్నా ప్రభువు నందు విశ్వాసముతో ఉండేది.

**హన్నా యొక్క ప్రార్థన**: ప్రతి సంవత్సరము దేవుని మందిరమునకు వెళ్ళిన సమయములో పెనిన్నా మరీ ఎక్కువ-

గా విసిగించి ఉండవచ్చు. ఆ సమయంలో ఎంతో బాధతో భోజనం చేయకుండా ఏడుస్తుండేది. ఎల్కానా హన్నతో - "హన్నా, నీ వెందుకు ఏడ్చుచున్నావు, నీవు భోజనము మానుట ఏల? నీకు మనో విచారమెందుకు కలిగినది? పదిమంది కుమాళ్లకంటె నేను నీకు విశేషమైన వాడను కానా ?" అని చెప్పి ఆమెను ఓదార్చుటకు ప్రయత్నించేవాడు. హన్నా మనసులోని వేదన ఎల్కానా అర్థము చేసుకొని ఉండకపోవచ్చు. తన బాధను ఎవరు అర్థము చేసుకోకపోయినా, ప్రభువు తప్పక అర్థం చేసుకుంటాడు అని హన్నాకు తెలుసు.

షిలోహులో ఎల్కానా కుటుంబపువారు భోజనము చేసిన తరువాత హన్నా ఒంటరిగా దేవుని మందిరమునకు వెళ్ళింది. హన్నా తనలో తాను ప్రార్థించుటకు మొదలు పెట్టింది. సంతానము కొరకు ఎన్నోసార్లు అక్కడ ప్రార్థించి ఉండవచ్చు. కానీ ఆ రోజు ప్రత్యేకంగా ప్రార్థించుట మొదలు పెట్టింది. ఆమె ఎంతో దుఃఖముతో నిండి వుంది. దేవుని సన్నిధిలో హన్నా ఎంతగానో ఏడుస్తూ - "ప్రభువా, నీ సేవకురాలనైన నాకు మగ పిల్లను దయ చేసిన ఎడల వాని తలమీదికి క్షౌరపు కత్తి ఎన్నటికి రానీయక వాడు బ్రతుకు దినములన్నియు నేను వానిని నీకు అప్పగింతును" అని ప్రార్థించి మ్రొక్కుబడి చేసుకుంది.

తనకు కుమారుడు జన్మిస్తే దేవుని పరిచర్య కొరకు వానిని అప్పగిస్తాను అని దేవునికి మ్రొక్కుబడి చేసుకుంది.

**యాజకుడైన ఏలీ**: హన్నా ప్రార్థన ను అక్కడ కూర్చొని ఉన్న యాజకుడైన ఏలీ కనిపెట్ట సాగాడు. హన్నా తన మనస్సులో ప్రార్థించు కుంటున్నది గనుక ఆమె పెదవులు కదులుచున్నాయి కాని మాటలు వినపడలేదు. హన్నా ద్రాక్షారసము త్రాగి మత్తుతో ఉన్నది అని ఏలీ తలంచాడు. ఏలీ హన్నాతో - "ఎంత వరకు నీవు మత్తురాలవై ఉందువు? నీవు ద్రాక్షారసమును నీ యొద్ద నుండి తీసివేయుము" అని చెప్పాడు. అప్పుడు హన్నా యాజకుడైన ఏలీ తో - "అది కాదు నా యేలినవాడా, నేను మనో దుఃఖము గలదాననై ఉన్నాను. నేను ద్రాక్షరసము నైనను, మద్యమునైనను పానము చేయలేదు గాని నా ఆత్మను ప్రభువు సన్నిధిని కుమ్మరించు కొనుచున్నాను. నీ సేవకురాలనైన నన్ను పనికిమాలిన దానిగా ఎంచవద్దు. అత్యంతమైన కోప కారణమును బట్టి బహుగా నిట్టూర్పులు విడుచుచు నాలో నేను దీని చెప్పు కొనుచున్నాను" అని చెప్పింది. అప్పుడు ఏలీ హన్నాతో - "నీవు క్షేమముగా వెళ్లుము ఇశ్రాయేలీయుల దేవునితో నీవు చేసికొనిన మనవిని ఆయన దయచేయును గాక" అని ఆశీర్వదించి పంపి వేసాడు. ఆ దినము నుండి హన్నా దుఃఖముగా ఉండుట మానివేసింది.

**హన్నా ప్రార్థన మనవిని దేవుడు నెరవేర్చుట**: షిలోహులో నుండి వచ్చిన తరువాత దేవుడు తన ప్రార్థన అంగీకరించి కుమారుని దయ చేస్తాడు అనే విశ్వాసముతో హన్నా సంతోషంగా ఉండసాగింది. తరువాత కొన్ని దినములకు హన్నా గర్భము ధరించింది. హన్నా ఎంతో సంతోషంతో దేవునికి కృతజ్ఞతలు చెప్పి ఉండి ఉండవచ్చు. కుమారుడు పుట్టినప్పుడు వానికి సమూయేలు అనే పేరు పెట్టారు. ప్రభువు హన్నా ప్రార్థన ఆలకించి ఆమెకు సంతానము దయ చేశాడు.

**హన్నా తన మ్రొక్కుబడిని నెరవేర్చుట**: హన్నా తన కుమారుని ప్రభువు పనికి అప్పగిస్తాను అని ఆలయములో చేసుకున్నమ్రొక్కుబడిని మరిచిపోలేదు. సమూయేలు తనకు ఎంతో ప్రియమైన కుమారుడైనప్పటికి అతడిని దేవుని పని కొరకు అప్పగించడానికి సిద్ధపడింది. సమూయేలు పాలు విడుచు వరకు షిలోహు లోని దేవుని మందిరమునకు వెళ్ళలేదు. పాలు మాన్పించిన తరువాత ఇంకా చిన్నవాడై ఉండగానే హన్నా సమూయేలును ఎత్తుకొని షిలోహులోని మందిరమునకు వెళ్ళింది. సమూయేలు దేవుని మందిరమునకు వెళ్ళినప్పుడు నాలుగు లేదా ఐదు సంవత్సరముల వయస్సు ఉండవచ్చు. యాజకుడైన ఏలీతో ఉండి పరిచర్య చేయాలి అని హన్నా సమూయేలుకు చెప్పి ఉండవచ్చు. ఆలయములో దుఃఖముతో ప్రార్థించినది తానేనని హన్నా ఏలీకి చెప్పింది. మందిరములో పరిచర్య చేయుటకు సిద్ధపడిన సమూయేలు కు దేవుడు తోడుగా ఉంటాడు అని హన్నా విశ్వసించింది. ఎంతో కృతజ్ఞతతో సమూయేలును దేవునికి ప్రతిష్టించింది, సమూయేలు కూడా అక్కడే ప్రభువుకు మ్రొక్కాడు.

బాలుడైన సమూయేలు నారతో నేయబడిన ఏఫోదును ధరించుకొని పరిచర్య చేయసాగాడు. హన్నా చిన్న అంగీని కుట్టి బలి అర్పించుటకు వచ్చినప్పుడు తెచ్చి సమూయేలుకు ఇచ్చేది. హన్నా నమ్మకత్వమును బట్టి దేవుడు మరి ముగ్గురు కుమారులను ఇద్దరు కుమార్తెలను అనుగ్రహించాడు. ఇప్పుడు హన్నాను పెనిన్నా విసిగించే అవసరము లేదు.

**సందేశము**: హన్నా దుఃఖముతో ప్రార్థించగా ప్రభువు ఆమె ప్రార్థనకు జవాబు ఇచ్చినట్లు చూసాము. తన హృదయ-

మును దేవుని సన్నిధిలో కుమ్మరించి తనకు కుమారుడు కావాలి అని హన్నా ప్రార్థించింది. తన ప్రార్థనలకు జవాబు ఇచ్చినప్పుడు ఎంతో సంతోషంతో దేవుని స్తుతించింది. యథార్థముగా ప్రార్థించిన వారి మానవులను విని దేవుడు ఉత్తరమిచ్చినట్లు బైబిల్ లో మనము ఎన్నో సార్లు చూడగలము.

ప్రభువైన యేసు భూమీమీద జీవించిన సమయంలో ఎంతగానో ప్రార్థించేవాడు. గెత్సేమనే తోటలో చెమట కారునంతగా ప్రార్థించాడు అని బైబిల్ లో చూడగలము. సిలువపై మరణించుటకు కావలసిన శక్తిని ప్రసాదించు నట్లు యేసు తండ్రికి ప్రార్థన చేశాడు. లోక పాపములను క్షమించు రక్షకునిగా సిలువలో మరణించుటకు దేవుడు యేసును పంపించాడు.

**అన్వయింపు**: దేవుడు మన ప్రార్థనలకు చెవి యొగ్గి ప్రత్యుత్తరమిస్తాడు. మనకు ఏది మంచిది అనే విషయము మన కంటే దేవునికి బాగా తెలుసు. కొన్ని ప్రార్థనలకు అనుకూలంగా జవాబు వస్తే, మరికొన్నింటికి ప్రతికూలంగా వస్తుంది. మరి కొన్నింటి కోసం ఎదురు చూడవలసి వస్తుంది. హన్నా వలె మనము దేవుని సన్నిధిలో మన హృదయాలు కుమ్మరించి యదార్ధముగా ప్రార్థించినప్పుడు ఆయన మన ప్రార్థన ఆలకిస్తాడు. మన పాపములకు క్షమాపణ పొంది, మన జీవితాలలో యేసును కలిగి ఉండడం ఈ లోకములో అన్నిటికన్నా ముఖ్యమైన విషయం. మన ప్రార్థన యథార్థముగా ఉండాలి. మన ప్రార్థనలకు జవాబు పొందినప్పుడు దేవునికి కృతజ్ఞతలు తెలియజేయాలి.


**కంఠతవాక్యము**: ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి (ఫిలిప్పీ 4:6).

# సమూయేలు పుట్టుక




ప్రతి సంవత్సరం హన్నా సమూయేలు కోసం
ఒక చిన్న అంగీ తెచ్చేది. 1 సమూ అధ్యా. 2

# సమూయేలు పుట్టుక



ప్రతి సంవత్సరం హన్నా సమూయేలు కోసం
ఒక చిన్న అంగీ తెచ్చేది. 1 సమూ అధ్యా. 2



# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| త | ఋ | భి | ఘ | ఢ | ఏ | ఋ | ఏ | ఋ | భ | ఛ | ప | ర | య | ర | ఛ | ఋ | ఛ |
| శ | ర | ఛ | భ | ర | భి | ఆ | ఫో | ప | ఆ | ఆ | ఏ | తో | ప | త | హొ | ఋ | త |
| య | ర | ప | శ | ఢ | శ | య | దు | ఆ | ఛ | త | త | హు | ర | ఛ | ఫ్నీ | ఘ | ఋ |
| ఆ | శ | శ | ఢ | త | ఋ | సూ | పు | ఢ | ఛ | ఘ | ఘ | ఛ | భి | ఏ | ఫ | ఛ | ఢ |
| భ | భి | య | ఏ | శ | య | ఘ | య | ఏ | భ | శ | ప | య | భ | ఆ | రో | ఏ | భ |
| ర | ఆ | భి | ఆ | ర | ఆ | ఋ | ఋ | భి | భ | ఋ | ఏ | శ | త | య | భి | య | త |
| య | ఏ | భ | త | ఘ | ఛ | ప | ఋ | ప | ప | ఢ | ప | భి | త | ప | భ | ర | భ |
| ఛ | భ | ఋ | ర | ప | త | షి | లో | హు | ఢ | రా | మ | త | యి | మ్సో | ఫీ | ము | ఢ |
| ఛ | ఏ | ఢ | ప | ఎ | ఫ్రా | యి | ము | భ | ర | ర | ప | ఏ | ర | శ | శ | త | య |
| స | మూ | యే | లు | భ | ప | ఢ | ప్ర | ఛ | ఛ | ఢ | ఘ | భి | భ | ర | ర | ఏ | ఆ |
| ఆ | భ | ఫీ | నె | హో | సు | శ | త్య | ప | భి | త | ప | య | శ | ఋ | ఢ | ర | శ |
| ఢ | ఋ | త | య | య | భ | ఋ | క్ష | భి | ఢ | య | ఏ | ఋ | భ | ప | ఢ | ప | శ |
| ఏ | ఢ | భి | ఎ | లీ | హు | ఘ | పు | ఘ | ఘ | ఎ | ల్కా | నా | యె | ఋ | భ | ఋ | ఏ |
| య | ఢ | భి | ఘ | ఢ | భి | ఆ | గు | ర | ఋ | ఢ | ఏ | ఏ | రో | పె | ఘ | శ | త |
| భి | భి | శ | ర | ఘ | ప | ర | డా | భి | ఆ | భి | ర | ఢ | హో | ని | శ | ఆ | ప |
| త | య | ఏ | త | ఢ | త | త | ర | శ | ఋ | శ | శ | ఢ | ము | న్నా | ఏ | య | ఘ |
| ఋ | ఢ | భి | ఋ | ఛ | త | త | ము | ఏ | భి | ఏ | ఏ | భ | ప | భ | ప | శ | ఏ |
| ఢ | ఏ | ఢ | ఛ | ఢ | ప | త | ఆ | భ | య | ఆ | ఆ | భి | ఏ | ఘ | భ | ర | ఏ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. రామతయిమ్సోఫీము
2. ఎఫ్రాయిము
3. ఎల్కానా
4. యెరోహాము
5. ఎలీహు
6. తోహు
7. సూపు
8. పెనిన్నా
9. హొఫ్నీ
10. ఫీనెహాసు
11. ప్రత్యక్షపుగుడారము
12. ఏఫోదు
13. షిలోహు
14. సమూయేలు
15. ఫరో